నిజం మా నైజం..!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 290 | శుక్రవారం,13 మార్చ్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## గ్యాస్ కొరత.. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకే: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ:** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవు తున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తమని తెలిపారు,రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం



సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం.. సరఫరా ఏ మేరకు ఉంది. గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. మరో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

## 'మోడీజి-ఎల్‌పిజి' .. ప్రతిపక్షాల నిరసన



న్యూఢిల్లీ : **వాస్తవ తెలంగాణ:** 'మోడీజి – ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్ (పేరు– నరేంద్రమోడీ, పని– లంగిపోవడం)', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంకగాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు.

## మౌనంగా బీఆర్ఎస్ మాజీ మంత్రులు..కేసీఆర్ సీరియస్



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ:** మాజీ మంత్రులు సైలెంట్ అయ్యారు.. అధికారంలో ఉన్నప్పుడు మోనార్క్‌ల్లా వ్యవహరించిన నేతలు.. గత ఎన్నికల్లో ఓటమి తరువాత పార్టీకి దూరంగా ఉంటున్నారు. పవర్‌లో ఉన్నప్పుడు సొంత జిల్లాల్లో సామంత రాజుల్లా వ్యవహరించిన నేతలు.. ఇప్పుడు పార్టీని పట్టించుకోకపోవడానికి కారణమేంటి? అప్పట్లో పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో హడావుడి చేసిన నేతలు.. ఇప్పుడెందుకు మొహం చాటేస్తున్నారు? ప్రజా సమస్యలపై పోరాడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుందని భయపడుతున్నారా? బీఆర్ఎస్ మాజీ మంత్రుల తీరుపై అధినాయకత్వం అసంతృప్తిగా ఉందా? అలాంటి వారిపై పార్టీ కేడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తోందా? పదవులు అనుభవించి, అంతో ఇంతో సంపాదించుకుని వెనకేసుకున్న తరువాత పార్టీకి మొహం చాటేయడమేంటన్న కార్యకర్తల ప్రశ్నలకు మాజీలు సమాధానం చెప్పుకునే పరిస్థితి లేదా? బీఆర్ఎస్ మాజీ మంత్రుల మౌనవ్రతంపై ప్రత్యేక కథనం మీకోసం..

## యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న గవర్నర్



యాదాద్రి,**వాస్తవ తెలంగాణ:** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి గర్భాలయంలో శ్రీస్వామి, అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ శ్రీ స్వామివారి జ్ఞాపికతోపాటు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## గురివింద కేటీఆర్..నీ నలుపు చూసుకో: ఆది శ్రీనివాస్



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ:** 'అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పుపై పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న గురివింద కేటీఆర్.. పదేళ్ల పాలనలో నీ కింద ఉన్న నలుపును ఒకసారి చూసుకో' అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హితవు పలికారు. ప్రజాస్వామిక విలువలు అన్న పదాన్ని ఉచ్చరించే అర్హతే కేసీఆర్ కుటుంబానికి లేదన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలను రాజ్‌భవన్ సాక్షిగా ఖూనీ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మంత్రిపదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ఆది శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో నిలదీశారు. కాగా రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు మొదలు పెట్టిందే కేసీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. "కడియం ఆడా.. మగా అంటున్న కేటీఆర్.. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎ?సలో చేర్చుకుని మంత్రులనూ చేసిన ఆయన ఏమవుతాడు?" అని ప్రశ్నిచారు.

## హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుంది




హైదరాబాద్ :**వాస్తవ తెలంగాణ:** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరా బాద్‌కు ఆహ్వానిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైటెక్ సిటీలోని నెట్ ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. తనకు బాల్యం నుంచే సినిమాలు అంటే ఇష్టమన్నారు. చెన్నై నుంచి హైదరాబాద్‌కు ఫిల్మ్ ఇండస్ట్రీని తీసుకువచ్చారన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లేనన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌కు భూమిని ఇవ్వాలని మంత్రిని ఆదేశిస్తున్నానన్నారు.

## పార్టీ ఫిరాయించలేదనడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ : కవిత



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ:** బీఆర్ఎస్ బీ ఫామ్‌పై ఎమ్మెల్యేగా గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు పోటీచేసిన ప్రజాప్రతినిధి పార్టీ ఫిరాయించలేదని చెప్పడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చలాంటిదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య చరిత్రలోనే చీకటి అధ్యాయమని బుధవారం ఎక్స్ వేదికగా ఆమె పేర్కొన్నారు. చట్టసభల సభ్యులు గీత దాటితే వేటు వేయాల్సిన వ్యవస్థ ఒక పార్టీ నిర్ణయాన్ని తమ తీర్పు ద్వారా ప్రకటించినట్లుగా ఉందన్నారు. ఎన్నికల్లో వేరే పార్టీ గుర్తుపై పోటీ చేసిన వారిపైనా అనర్హత వేటు పడకుంటే దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందా? అని కవిత నిలదీశారు.

## అమెరికా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై 'సెక్షన్ 301'



వాషింగ్టన్ : **వాస్తవ తెలంగాణ:** భారత్, చైనా, బంగ్లాదేశ్ సహా 16 కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ యంత్రాంగం వాణిజ్య చట్టం 1974లోని 'సెక్షన్ 301'ను ప్రయోగించేందుకు సిద్ధమైంది. టారిఫ్‌లు చట్టవిరుద్ధమని గతనెల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆయా దేశాలపై టారిఫ్‌ల ఒత్తిడిని పునరద్ధరించేందుకు చట్టవిరుద్ధమైన వాణిజ్య విధానాల దర్యాప్తులను ప్రారంభించింది.సెక్షన్ 301 వాణిజ్యభాగస్వామ్యులపై సుంకాలు లేదా ఇతర ప్రతీకార చర్యలను చేపట్టే అధికారం యుఎస్ వాణిజ్య ప్రతినిధికి ఇస్తుంది. ఇతర దేశాలు అనుసరిస్తున్న చట్టవిరుద్ధమైన వాణిజ్య విధానాలను సవాలు చేయడమే ఈ సెక్షన్ 301 లక్ష్యం. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా లేదా అనేదానిపై ఈ సెక్షన్ కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు కలిగిస్తుంది. అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ అనంతరం తమకు నష్టం కలిగిస్తున్నాయంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆయా దేశాలపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది.రానున్న ఏప్రిల్, మే నెలల్లో యూరోపియన్ యూనియన్, భారతదేశం, జపాన్,దక్షిణ కొరియా మరియు మెక్సికోలపై కొత్త సుంకాలను విధించే అవకాశం ఉందని అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ పేర్కొన్నారు. అదనపు సామర్థ్య దర్యాప్తుకు లోబడి ఉన్న ఇతర వాణిజ్య భాగస్వామ్యులలో తైవాన్, వియత్నాం, థాయిలాండ్, మలేషియా, కంబోడియా, సింగపూర్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, స్విట్జర్లాండ్ మరియు నార్వేలు ఉన్నాయి. అయితే ఈ వాణిజ్య దర్యాప్తు కింద అమెరికా రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశం కెనడా పేరును సూచించలేదు. ఈ దర్యాప్తులు తయారీ రంగాల్లో నిర్మాణాత్మక అదనపు సామర్థ్యం మరియు ఉత్పత్తి ఆధారాలు ఉన్న ఆర్థిక వ్యవస్థలపై దృష్టిసారిస్తాయని బుధవారం గ్రీర్ కాన్ఫరెన్స్ కాల్‌లో మీడియాకు వెల్లడించారు.బలవంతపు శ్రమతో ఉత్పత్తి చేయబడిన వస్తువుల దిగుమతులను నిషేధించడానికి సెక్షన్ 301 కింద మరో దర్యాప్తును ప్రారంభించనున్నట్లు గ్రీర్ తెలిపారు. ఈ దర్యాప్తు 60కంటే ఎక్కువ దేశాలకు వర్తిస్తుందని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బైడన్ సంతకం చేసిన ఉయ్ఘర్ ఫోర్స్ లేబర్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద చైనా నుండి సోలార్ ప్యానెల్ దిగుమతులు మరియు ఇతర వస్తువులపై అమెరికా కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ సెక్షన్ కింద ఈ చర్యలను ఇతర దేశాలకు విస్తరించే అవకాశం ఉంది.

# ఘనంగా జరిగిన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజ



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//** పెద్దమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో శంకుస్థాపన పూజా కార్యక్రమం గురువారం నిర్వహించారు.వేద పండితుల సమక్షంలో మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ గుడి ముదిరాజ్ సంఘం ది కాదు గ్రామం గుడి అన్నట్టుగా అందరినీ పూజలో భాగస్వాములను చేసి ముదిరాజ్ లు గ్రామ ప్రజల చేత ప్రశంసలు పొందారు.ఈ ఆలయం గ్రామానికి పై భాగంలో నిర్మించడంతో గ్రామానికి అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆలయాన్ని అతి తొందరలోనే నిర్మించి జాతర నిర్వహిస్తామని ముదిరాజ్ సంఘం పెద్దలు తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్ద ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే జీఎంఆర్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి నూతన ఆలయంలో శనివారం ఉదయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.


# కంటోన్మెంట్ బోర్డు సి ఇ ఓ తో భేటీ అయిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణాడైలీ న్యూస్** /.కంటోన్మెంట్ బోర్డు సి ఇ ఓ అరవింద్ కుమార్ ద్వివేది తో గురువారం ఎమ్మెల్యే శ్రీగణేష్ బోర్డు కార్యాలయంలో భేటీ అయ్యారు.ఈ భేటీలో ముఖ్యంగా రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలో ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగను జరుపుకునేలా అన్ని దర్గాలు, మజీద్ లు, వీధులన్నీ శుభ్రంగా ఉండేలా, వీధి దీపాలు అన్ని పూర్తి స్థాయిలో వెలిగేలా, డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ అన్నీ క్లీన్ గా ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.అలాగే వేసవిలో నియోజకవర్గ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా పాడైపోయిన బోర్లను బాగు చేయించాలని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించడంతో సి ఇ ఓ సంబధిత అధికారులకు వెంటనే తన కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలోనే తగిన ఆదేశాలు జారీ చేసి, పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో వీరితో పాటు హెల్త్ వాటర్ డిపార్ట్మెంట్ ల అధికారులు దేవేందర్, శశాంక్ పాల్గొన్నారు.

# మేడ్చల్ ప్రజలకు త్వరలో మంచినీటి సరఫరా ఉప శీర్షిక:ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వినతి -- అధికారులు సానుకూల స్పందన





CH. MALLA REDDY
M.L.A.
FORMER MINISTER
043-MEDCHAL CONSTITUENCY

H.No. 1-03-067, Jayanagar Colony,
New Bowenpally, Secunderabad-500011
Phone : 040-35543064
E-mail : chmallareddy[illegible]@gmail.com

Date: 12.03.2026

To,
The Managing Director,
Hyderabad Metropolitan Water Supply and Sewerage Board (HMWSSB),
Hyderabad.

Subject: Urgent representation regarding acute water scarcity in various colonies of Medchal – 297 & Pudur-Kistapur 298 Division, Medchal Constituency – Reg.

Respected Sir,

I am writing to bring to your immediate attention the distressing water supply situation prevailing in various colonies under the Medchal – 297 & Pudur-Kistapur 298 Division. For the past two years, residents of these colonies have been facing severe hardships due to inconsistent and inadequate water supply. Despite numerous representations to local officials, the situation remains unresolved. Currently, water is being supplied only once every 7 to 10 days, and that too for a meager duration of 30 to 40 minutes.

This level of supply is entirely insufficient to meet the basic daily needs of the families residing in these areas. The prolonged nature of this crisis has caused significant public outcry and dissatisfaction.

I, therefore, request you to review the existing water distribution schedule for the Medchal – 297 & Pudur-Kistapur 298 Division. Direct the concerned departmental engineers to identify and rectify any technical glitches or pipeline issues. Ensure that the frequency and duration of water supply are increased to a sustainable level as a matter of priority.

I trust you will treat this matter with the seriousness it deserves and initiate prompt action to alleviate the suffering of the residents.

Yours sincerely,

CH. MALLA REDDY.



**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచన మేరకు ప్రతినిధులు హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి నిర్వహణ అధికారి కె అశోక్ రెడ్డి ను కలిసి వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు వెంటనే మంచినీటి సరఫరా చేయాలని, అలాగే మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు రెండు మూడు రోజుల్లో మేడ్చల్ ప్రజలకు మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్, మేడ్చల్ మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు , అధికారులు సమన్వయంతో పని చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు, సర్పంచులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నోడల్ అధికారి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలంచేసి , తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే.. తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. పట్టణ ,గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక బృహత్కర కార్యక్రమం ఇది అని అన్నారు. గ్రామ సర్పంచులు గ్రామం నాది అనే స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. 99 రోజుల్లో అనేక కార్యక్రమాల చేపడుతునట్లు చెప్పారు. సుబిక్షమైన పట్టణ ,పల్లెల కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల అబివృద్ధి , ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం నిరతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, జీరో విద్యుత్,సన్నబియ్యం,మెడికల్ కాలేజీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టామన్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను తీర్చి, పథకాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శాంతి భద్రతను కాపాడాలని,రోడ్డు ప్రమాదాల వల్ల రోజు రోజుకు మరణాల సంఖ్య పెరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి,డ్రగ్స్,సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.నోడల్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణ,గ్రామీణ ప్రజా ప్రతినిధుల పదవి చిన్నదైన బాధ్యత పెద్దదన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా అవసరాలను తీర్చాలన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..పట్టణ,గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం చూపించాలన్నారు .అంతకు ముందు సమాచార పౌర సంబంధాల శాఖ మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల ఫోటోల ఎగ్జిబిషన్ ను అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సహకార సంఘాల క్షేత్ర పర్యటన





**వాన్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** (ఆంజనేయులు) మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బి.కాం విద్యార్థులకు విద్యా పరమైన ఫీల్డ్ ట్రిప్‌ను మెదక్ మరియు కొత్తపల్లి సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులు సహకార సంఘాల నిర్వహణ విధానం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వాటి పాత్ర, రైతులకు అందించే సేవల గురించి ప్రత్యక్షంగా అవగాహన పొందారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి (ఇజూ) కరుణాకర్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధిలో సహకార సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీపై రుణాలు, ఎరువులు, విత్తనాలు వంటి అవసరాలను సహకార సంఘాలు అందిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని చెప్పారు.అలాగే కొత్తపల్లి సహకార సంఘం ప్రత్యేక అధికారి శంకర్ మాట్లాడుతూ సంఘం కార్యకలాపాలు, సభ్యులకు అందించే సేవలు, రుణాల పంపిణీ విధానం గురించి విద్యార్థులకు వివరించారు. సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు సంఘ నిర్వహణ విధానం మరియు రైతులకు అందించే సేవల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా కామర్స్ విభాగాధిపతి డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలలో నేర్చుకునే సిద్ధాంత జ్ఞానంతో పాటు ప్రాయోగిక అవగాహన కూడా చాలా ముఖ్యమని తెలిపారు. సహకార సంఘాల పని విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సహకార సూత్రాలు మరియు నిర్వహణ విధానాలపై లోతైన అవగాహన పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో పరిశోధనా దృక్పథం మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, డాక్టర్ హరిత, రఫిక్ పాల్గొన్నారు. అలాగే జిల్లా సహకార శాఖ ఉద్యోగి విష్ణు భరత్ కూడా ఈ పర్యటనలో పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు సహకార వ్యవస్థపై ప్రాయోగిక అవగాహన పొందారు. ఇటువంటి పర్యటనలు విద్యార్థులలో ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని అధ్యాపకులు తెలిపారు.

# జవహార్ నాగర్ పరిధిలో గంజాయి తో ఇద్దరి వ్యక్తులను పట్టుకున్నా జవహార్ నాగర్ పోలీసులు



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 11.03.2026 నాడు సాయంత్రం 6 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు మల్లికార్జున నగర్ కమాన్ దగ్గర ఓపెన్ గ్రౌండ్ దగ్గర అంబేద్కర్ నాగార్ ఇద్దరు వ్యక్తులు గంజాయితో సంచరిస్తున్నారని నమ్మదగిన సమాచారం రావడం తో అక్కడికి మహిళా ఎస్సై మౌనిక ఆధ్వర్యంలో మరియు సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారు. వారిని అదుపులోకి తీసుకొని చెక్ చేయగా వారి దగ్గర గంజాయి 1 కిలో 50 గ్రాములు గంజాయి దొరికినది. వెంటనే వారిని అదుపులో తీసుకొని విచారించగా వారి పేర్లు కొల్లిపాక కౌశిక్ తండ్రి శ్రీనివాస్ ఏజ్:23 వయస్సు మల్లికార్జున్ నగర్ దమ్మాయిగూడ మరియు దేవేంద్ర సన్ ఆఫ్ కోటయ్య వయస్సు:22 సంవత్సరాలు నివాసం మల్లికార్జున్ నాగర్ గంజాయి నీ విక్రయిస్తున్నట్టు తెలిపినారు. కావున వారి నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం గురువారం రిమాండ్ కి కి పంపడం జరిగింది. అని పోలీసులు ఒక ప్రకటన లో తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు ఇంటర్మీడియట్ విద్యాధికారి- మాధవి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** గురువారం జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర కెమిస్ట్రీ కామర్స్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6085 గాను 5895 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 279 గాను 260 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో పదకొండవ రోజు హాజరు శాతం 96.71 % గా నమోదైంది. ఈరోజు తో మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తి కావడం జరిగింది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ నీ కలిసినా మీర్ పేట్ హెచ్ బి కాలనీ వెల్ఫర్ అసోసియేషన్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (హెచ్ బీ కాలనీ ఫేజ్ -2) సంక్షేమ సంఘం (2026-2028) గాను ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని, మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాసరెడ్డి ల తో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# "అభివృద్ధి ప్రదాత" బి ఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ కి ధన్యవాదాలు...




**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** గురువారం 132 - జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పూర్తిస్థాయి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీలోని జీహెచ్ఎంసీ పార్క్ పరిరక్షించడంతో పాటుగా భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టేలా అధికారులను ఆదేశించాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ లోని అన్ని డివిజన్ల లో కోట్లాది రూపాయల నిధులతో గత 12 ఏళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కార్యదర్శి కృష్ణ గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సర్వేశ్వరరావు, జగదీశ్వర రావు, గడ్డం మల్లేష్, రమేష్, వెంకట్ రెడ్డి, బసంత్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శ్రీధర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ప్రజలకు త్వరలో మంచినీటి సరఫరా ఉప శీర్షిక:

## ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వినతి -- అధికారులు సానుకూల స్పందన





CH. MALLA REDDY
M.L.A.
FORMER MINISTER
043-MEDCHAL CONSTITUENCY

H.No. 1-03-057, Jayanagar Colony,
New Bowenpally, Secunderabad-500011
Phone : 040-35543054
E-mail : chmallareddy999@gmail.com

Date: 12.03.2026

To,
The Managing Director,
Hyderabad Metropolitan Water Supply and Sewerage Board (HMWSSB),
Hyderabad.

Subject: Urgent representation regarding acute water scarcity in various colonies of Medchal – 297 & Pudur-Kistapur 298 Division, Medchal Constituency – Reg.

Respected Sir,

I am writing to bring to your immediate attention the distressing water supply situation prevailing in various colonies under the Medchal – 297 & Pudur-Kistapur 298 Division. For the past two years, residents of these colonies have been facing severe hardships due to inconsistent and inadequate water supply. Despite numerous representations to local officials, the situation remains unresolved. Currently, water is being supplied only once every 7 to 10 days, and that too for a meager duration of 30 to 40 minutes.

This level of supply is entirely insufficient to meet the basic daily needs of the families residing in these areas. The prolonged nature of this crisis has caused significant public outcry and dissatisfaction.

I, therefore, request you to review the existing water distribution schedule for the Medchal – 297 & Pudur-Kistapur 298 Division. Direct the concerned departmental engineers to identify and rectify any technical glitches or pipeline issues. Ensure that the frequency and duration of water supply are increased to a sustainable level as a matter of priority.

I trust you will treat this matter with the seriousness it deserves and initiate prompt action to alleviate the suffering of the residents.

Yours sincerely,

CH. MALLA REDDY.

**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచన మేరకు ప్రతినిధులు హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి నిర్వహణ అధికారి కె అశోక్ రెడ్డి ను కలిసి వినతి పత్రం అందజేశారు.మేడ్చల్ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు వెంటనే మంచినీటి సరఫరా చేయాలని, అలాగే మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు రెండు మూడు రోజుల్లో మేడ్చల్ ప్రజలకు మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్, మేడ్చల్ మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** గురువారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లోని ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ గ్రేడ్ విద్యార్థులకు నిర్వహించిన "గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి కొంత సమయాన్ని కేటాయిస్తూ ఉన్నట్లయితే వారికి తల్లిదండ్రులకు మధ్య సంబంధం, క్రమశిక్షణ, మంచి వాతావరణం మరింత పెంపొంది వారి భవిష్యత్తు ఉజ్వలంగా పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఎండి.ఆజం, బ్రహ్మానంద్ చారి, ఇందిరా గౌడ్, మెట్ల శ్రీను, ఖయూమ్, కోల శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బొంతు శ్రీదేవి యాదవ్ కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధి పనుల పరిశీలనా.. స్థానికుల హర్షం




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు సుమారు ?55 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో, వాటిని స్వయంగా వెళ్లి పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్ . మార్కెట్ ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు చేపట్టిన ఈ పనులతో వ్యాపారులు మరియు స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యం కలగనుంది. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ బొంతు శ్రీదేవి యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ, కుషాయిగూడ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా డివిజన్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోచయ్య గౌడ్,నాగిళ్ళ బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్,మైలారం బాల్ నరసింహ,చిందం బాలనరసింహ,ప్రకాష్ రెడ్డి,క్రాంతి, భాను నేత,ఆకుల బాలరాజు,రామ రెడ్డి,నవనీత రెడ్డి,నిర్మల,మున్నీ కుషాయిగూడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్,లక్ష్మీ నారాయణ,ఐత రమేష్,రమేష్ గౌడ్,కృష్ణ, రాజి రెడ్డి,రవి నాయక్,మహేష్, సుధాకర్, రవీందర్,రాములు నాయక్,కరుణాకర్ స్థానిక మార్కెట్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతాం

## - గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
## - 18వ వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి తో కలిసి పర్యటన



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సమస్యలు పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి చైర్మన్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా గురువారం కౌన్సిలర్ రాజిరెడ్డితో కలిసి చైర్మన్ కుమార్ గౌడ్ కాలనీ పరిధిలో పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల పరిస్థితి, త్రాగునీటి సరఫరా, చెత్త తొలగింపు, స్ట్రీట్ లైట్లు, విద్యుత్ సమస్యలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అతి త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, స్థానిక సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభిశెట్టి రాజశేఖర్, నాయకులు మద్ది శేఖర్ రెడ్డి, కృష్ణ, కిషోర్, అర్జున్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల పెంపుకు కృషి
## చేస్తా : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**గురువారం 132 - జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ రంగారెడ్డి బండ ప్రాంతంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాల మార్పు, భూగర్భ డ్రైనేజీ సామర్థ్యం పెంపు, మంజీరా నీటి పెంపు వంటి సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యే కి విన్నవించారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలతో పాటు యాదిరెడ్డి బండ వంటి బస్తీలలో కూడా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి అభివృద్ధి పరుస్తామన్నారు. అంతకముందు స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీకాంత్, ఏఈ జ్ఞానేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివప్రసాద్, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్
## పంపిణీ చేసిన మాజీ సర్పంచ్



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//** విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని మాజీ సర్పంచ్ బుర్ర సురేష్ గౌడ్ అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్ పెన్నులతోపాటు పరీక్షకు సంబంధించిన వస్తువులు గురువారం ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ పరీక్షలు మంచిగా రాసి తల్లిదండ్రులకు , గ్రామానికి, ఉపాధ్యాయులకు , పాఠశాలు మంచి పేరు తేవాలని సూచించారు.మంచి మార్కులు వచ్చిన ముగ్గురికి ఇంటర్ కు సంబంధించిన మెటీరియల్ ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వార్డు మెంబర్ మైసమ్మ,వెంకటేష్ లు మాట్లాడారు మొదటి ర్యాంకు వచ్చినవారికి 5 వేలు నగదు బహుమతి ఇస్తామని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అందరి సహకారం ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కీసర సర్కిల్ లో ప్రజ పాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం..

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ కీసర సర్కిల్-01 పరిధిలోని ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా 7వ రోజు (12/03/2026) సర్కిల్ పరిధిలో సి డ డి వ్యర్థాలు గుర్తించి, ఇట్టి వ్యర్థాలు తరలించుటకు గాను ఏర్పాట్లు చేయుట జరిగినది.




అని సర్కిల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## చర్లపల్లి డివిజన్ ఎస్సీ బస్తీలో
## అభివృద్ధి సహకరిస్తున్న బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జడ్జి మమత మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య విజ్ఞప్తి మేరకు బంగారు మైసమ్మ గుడి సమీపంలో 1). ఒక లైన్ 140 మీటర్లు 2).రెండవ విధి లైన్ లో 80 మీటర్లు పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం బొంతు శ్రీదేవి యాదవ్ ఆదేశాల మేరకు ఈరోజు పైపులు చేరుకున్నాయి. ఈ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో, స్థానిక బస్తీ వాసులు బొంతు శ్రీదేవి కి కృతజ్ఞతలు తెలియజేశారు.13 లక్షలు రూపాయలతో అభివృద్ధి పనులకు సహకరించేందుకు గాను జడ్జి మమత ఫోన్ లో బొంతు శ్రీదేవి యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, భానుచందర్, మంచాల లక్ష్మయ్య ,గణేష్, దీపు, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో అంబరాన్ని అంటిన మహిళా దినోత్సవ సంబరాలు

పటాన్చెరుకు తరలి వచ్చిన మహిళలోకం
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. ఆలోచింపచేసిన ఉపన్యాసాలు..
మార్పు ఇంటి నుండి మొదలు కావాలి
ప్రతి మహిళా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలి..
ప్రత్యేక క్యాంపుల ద్వారా హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణీ
మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళా విద్యావంతురాలు అయితే ఒక తరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. సర్వైకల్ క్యాన్సర్ విముక్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పివి వ్యాక్సిన్ ను బాలికలతో మొదలు మహిళలందరూ వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన పక్షంలో పటాన్చెరు నియోజకవర్గంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి మహిళకు వ్యాక్సిన్ అందిస్తామని హామీ ఇచ్చారు. గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు కేంద్రంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆడ కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటిల్లు నుండి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురి కావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు. ప్రముఖ వైద్యులు, ఎమ్మెల్యే జిఎంఆర్ కోడలు గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎందరో మహిళల త్యాగం నెలకొని ఉందని తెలిపారు. మహిళ ఆర్థిక అభ్యున్నతి, ఉన్నత అవకాశాలు పొందాలంటే సంపూర్ణ సహకారం అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుటుంబానికి వెన్నెముకగా నిలిచే మహిళ తన ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం విధిగా ఆరోగ్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పివి వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని కోరారు. అవసరమైన పక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి లు ప్రసంగించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాప్ర మున్సిపాలిటీ ఆఫీస్ లో దళారుల వ్యవస్థ...

## ప్రైవేటు వ్యక్తులు అధికారుల హోదా లో పనులు.. విస్తు పోయినా కాప్ర ప్రజలు..






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర సర్కిల్ మున్సిపల్ ఆఫీసు లో దళారుల వ్యవస్థ పెచ్చు మీరుతుంది. ప్రైవేట్ వ్యక్తులు అధికారుల హోదాలో పనులు చక్కబెట్టే స్థితిలో కాప్రా మునిసిపాలిటీ ఆఫీసులో కనపడుతుంది. అట్టి ప్రైవేట్ వ్యక్తి అయినా రఘు ఎవరు అనేది చాలామందిలో మిగిలిన ప్రశ్న.? ఈ వ్యవహారం విలేకరుల దృష్టికి వచ్చిన వెనువెంటనే కాప్రా మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ కి వెళ్ళగా అక్కడ రఘును విలేకరుల బృందం ప్రశ్నించింది. అందుకు రఘు పూర్తి ఆశించిన స్థాయిలో విలేకరులకి సమాధానం ఇవ్వలేక బయటకి వెళ్లిపోయాడు. విలేకరులు అడిగిన ప్రతి ప్రశ్నకి సమాధానం చెప్పకుండా దురుసుగా సమాధానం ఇస్తూ నన్ను తుల్జాసింగ్ నియమించాడు అని దురుసుగా సమాధానం ఇచ్చాడు. కానీ రఘు కారు డ్రైవర్ను అని సమాధానం ఇచ్చాడు. కానీ మున్సిపల్ ఆఫీసులో ఫైల్ చక్కపెట్టడం మరియు కాప్రా సర్కిల్ లో కన్స్ట్రక్షన్ స్థలాలలో వెళ్లి నట్లుగా చాలామంది విలేకరుల దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని రఘును ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పకుండా మొహం చాటేస్తూ బయటకి వెళ్ళాడు. ఇట్టి వ్యవహారం మున్సిపల్ ఏసిపి కి తెలియజేయడం జరిగింది. ఇట్టి వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని ఏసిపి తెలిపారు.

# కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ని ప్రజా సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**నూతనంగా నియమితులైన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ని జోనల్ కమిషనర్ ఆఫీసులో కుత్బుల్లాపూర్ జోన్ లోని 24 డివిజన్లలో నెలకొన్నటువంటి సమస్యలు మరియు నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి గురువారం కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కమిషనర్ ని కలిసి పలు వినతి పత్రాలు అందజేశారు...ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్పందిస్తూ పలు సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు... శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జోన్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి పనులు మరియు నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని తెలిపినట్లు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ కాలనీలా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా నాయకులు మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన సహించేది లేదు

## సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ ఇఫ్తార్ విందు ఫ్లెక్సీలో ఏఎంసీ చైర్మన్ ఫోటో లేకపోవడం పట్ల ఆగ్రహం

**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 12 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే సహించబోమని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి ఫోటో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్ పెల్లి పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ఇలాంటి లోపాలు జరగడం అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజా ప్రతినిధుల ఆదేశాల ఫలితమా అన్నది స్పష్టత ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చిన్నచూపు చూస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ విషయంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ప్రభుత్వ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ ఫిషర్మెన్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ, కల్లెడ గంగాధర్, చిట్టాపూర్ మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే






**వాస్తవ తెలంగాణ:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 12 : కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్, మహిళల ఆరోగ్య రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన హెచ్ పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలు, మహిళలు, ఇతర రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే హెచ్ పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో కీలకమని ఎమ్మెల్యే వివరించారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ కేన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ ఛైర్మన్ షాహిద్ ఉల్ అహద్, ఆసుపత్రి సూపరిండెంట్ సునీతా రాణి, స్థానిక కౌన్సిలర్లు వసీం, మోసీన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులు, పేదల సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి:ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడియానిపల్లి రాజు మాదిగ

**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): రాష్ట్రంలో దళితులు, పేదలు, బీసీలు మరియు అణగారిన వర్గాలు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారని గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడెల్లి ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడియనిపల్లి రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద పెద్ద హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వాటిని పూర్తిగా మర్చిపోయిందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మాదిగలు అత్యధికంగా ఉన్నపటికీ మాదిగలకు పార్లమెంట్ స్థానం ఇవ్వకుండా మాదిగలను మోసం చేస్తున్నారని అదేవిదంగా రాజ్యసభ స్థానం ఇవ్వకుండా తన రెడ్డి ఆధిపత్య కులానికి ఇప్పించుకోవడం ప్రజా పాలన పేరుతో రెడ్డి పాలనకు నిదర్శనం అన్నారు. అదేవిదంగా నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే కానీ ప్రభుత్వం స్పాందించక పోవడం ప్రజల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దళితులకు హక్కుగా రావలసిన సంక్షేమ పథకాలు, ఉద్యోగ అవకాశాలు, విద్యా సదుపాయాలు సరైన విధంగా అమలు కావడం లేదన్నారు. ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరామన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తోందని. ఇది చాలా దురదృష్టకరామన్నారు. వెంటనే పేద ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని. లేనియెడల దళిత సంఘాల, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొయ్యాల వెంకటేష్ మాదిగ, గద్వాల జిల్లా ఎమ్మెసెఫ్ అధ్యక్షులు కమలాకర్ మాదిగ,సీనియరు నాయకులు దేశింగ్ మాదిగ,మల్లేష్ మాదిగ ,వెంకటేష్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా గురువారం పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**వాస్తవ తెలంగాణ:**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12:ఈ నెల 14 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి పరీక్షలు -- విద్యార్థులు , అధికారులు కోసం సూచనలుజిల్లా లో పదవ తరగతి పరీక్షలు ఈ సంవత్సరం 14.03.2026 నుండి 16.04.2026 వరకు మొత్తం 65 రెగ్యులర్ సెంటర్లలో జరుగనున్నాయి. **మొత్తం 13,154 విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు.ప్రధాన సూచనలు:**పరీక్షా అధికారులు:చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్టుమెంటల్ అధికారులు -- 65ఇన్విజిలేటర్లు -- 739 పరీక్షా సమయం: ఉదయం 09:30 ూవీ నుండి 12:30 PM వరకు. విద్యార్థులు తమ కేటాయించిన కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరాలి.హాల్ టికెట్: అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు: www.bse.t elangana.gov.in?? పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్ మాత్రమే తీసుకెళ్ళాలి. **నిషేధిత వస్తువులు:**సెల్ ఫోన్లు, పేజర్లు, క్యాల్క్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పాఠ్యపుస్తకాలు, ప్రింటెడ్ మెటీరియల్స్, నకలులు నేరుగా కేంద్రానికి తీసుకురావడం అనుమతించబడదు.పరీక్షా వ్యవహారం:విద్యార్థులు పరీక్ష సమయంలో కేంద్రం నుంచి బయటకు వెళ్ళకూడదు, సమాధాన పత్రం పూర్తయినప్పటికీ, కేటాయించిన సమయం ముగిసే వరకు హాల్ లో ఉండాలి.హాల్ టికెట్ లేదా ఓమర్ షీట్ లో ఏవైనా తప్పులు ఉంటే, ఇన్విజిలేటర్ లేదా చీఫ్ సూపరింటెండెంట్ కి వెంటనే తెలియచేయాలి.కంట్రోల్ రూమ్:24 గంటల పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9959670118 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

# కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**వాస్తవ తెలంగాణ:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 12 : కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పట్టణ, మండలానికి చెందిన లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొత్తం 75,08,700/- (డెబ్బై ఐదు లక్షల ఎనిమిది వేల ఏడు వందల రూపాయలు) విలువగల 75 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఎంతో సహాయపడుతున్నాయని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, పసిబిడ్డల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దరిశెట్టి రాజేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు మోసిన్, పొట్ట సురేందర్, నాయకులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, నీలి శ్రీనివాస్, టేకుల నరేష్, అర్బాజ్, మిట్టపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు సంస్కారం అవసరమే జిల్లా విద్యాధికారి రాము

**వాస్తవ తెలంగాణ:**, జగిత్యాల ప్రతినిధి, మార్చి 12 : చదువుతోపాటు సంస్కారం అలవాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు. పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంపులో గురువారం పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశానికి జిల్లా విద్యాధికారి రాము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా నిర్భయంగా రాయాలని అన్నారు. అదేవిధంగా పరీక్షల తర్వాత మరుసటి రోజు పాఠశాలకు వచ్చి తదుపరి సబ్జెక్టు ప్రిపేర్ కావాలని, సందేహాలున్నచో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు జిల్లా విద్యాధికారి హాల్ టికెట్స్, పరీక్షా ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు బాసిత్, శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, పవన్, ప్రభాకర్, షకీల్, అనుజ, ప్రవీణ్ తదితరులున్నారు.



# అన్నారం గ్రామంలో లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో లో దాదాపు 10000 విలువ కలిగిన పరీక్ష సామాగ్రిని శ్రీఆర్యభట్ట జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అందజేశారు

**వాస్తవ తెలంగాణ:**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారం లో శ్రీ ఆర్యభట్ట విద్యా సంస్థల ఆధ్వర్యంలో నేడు అన్నారం గ్రామంలో లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో లో దాదాపు 10000 విలువ గలిగిన పరీక్ష సామాగ్రిని శ్రీఆర్యభట్ట విద్యాసంస్థల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి కేశిరెడ్డీ గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ లో పదవ తరగతి ఎంతో కీలకమైనదని విద్యార్థులందరూ కష్టపడి చదివి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ హన్మంత్ రావ్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. కృష్ణ ప్రసాద్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి మండల విద్యాధికారి గంగుల నరేశం

**వాస్తవ తెలంగాణ:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 12 : విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని మండల విద్యాధికారి గంగుల నరేశం అన్నారు. కోరుట్ల పట్టణంలోని పి.యం.శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల నరేశం పదవ తరగతి తల్లిదండ్రుల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ఈ నెల 14 తేదీ నుండి ఏప్రిల్ 13 వరకు జరుగుతాయని, పరీక్షల మధ్య గ్యాప్ రోజులలో కూడా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తామని, విద్యార్థులు తరగతులకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి పదవ తరగతి సెంటర్ లో విద్యార్థులకు ఫర్నిచర్, త్రాగునీరు, హెల్త్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా చదివే విధంగా, శారీరక ఆరోగ్యం కలిగి ఉండడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని, ఒత్తిడికి దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, ఉపాధ్యాయులు సంతోష్, సుమలత, అరుణ, నాగరాజు, సి.ఆర్.పిలు పి.గంగాధర్, జ్యోతిలు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, మున్సిపల్ చైర్మెన్ కు, కౌన్సిలర్లు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి - గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీ లుగా తీర్చిదిద్దాలి







**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12: భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి పథం లో ముందుండాలి: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సర్పంచ్, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించేందుకు గురువారం కళాభారతి వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తేది 06 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు అమలు చేయనున్న ఈ కార్యాచరణ ప్రణాళిక పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం "జయ జయ హే తెలంగాణ" గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా 10 థీమ్‌లపై పూర్తి అవగాహన కలిగి గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, విద్యా మరియు ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను స్వచ్ఛంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు , సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి హాజరు నమోదు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై జిల్లా పంచాయతీ అధికారి (డి పి ఓ) వివరించగా, తాగునీటి సరఫరా మరియు వేసవి కార్యాచరణ ప్రణాళికపై ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ ( ఆర్ డబ్ల్యూ ఎస్) వివరణ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం ( ఈ సి ఎస్ ), సెర్ప్ కార్యక్రమాలు, వనమహోత్సవం, నర్సరీల ఏర్పాటు, పచ్చదనం పెంపు, అలాగే పట్టణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై డి ఆర్ డి ఓ వివరించారు. నాణ్యమైన విద్య అందించడం, మధ్యాహ్న భోజన పథకం (యం డి యం) సమర్థవంతమైన అమలు, విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌లను తగ్గించే చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు నివాస విద్యాసంస్థల పరిస్థితిపై డీఎస్సీ డివో వివరాలు అందించారు. ధ్యాహ్న భోజన విరామం అనంతరం ప్రసూతి, శిశు సంరక్షణ, రోగనిరోధకత, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాలకు రిఫరల్ విధానం, వెక్టర్ జనిత వ్యాధుల నియంత్రణపై డి యండహెచ్ ఓ , డి సి హెచ్ ఓ వివరించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏసీపీ నిర్వహించగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు సంబంధించిన సిపిర్ ప్రదర్శనను డి యండహెచ్ ఓ బృందం నిర్వహించింది. డ్రగ్స్ వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, అంగన్‌వాడీ కేంద్రాల సేవలు, పోషకాహారం, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, సామ్/యం ఎ యం కేసుల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. పంటల వైవిధ్యీకరణ, సౌర వ్యవస్థల ప్రయోజనాలు, నేల ఆరోగ్య కార్డుల జారీ, యూరియా యాప్ వినియోగం, నానో యూరియా ప్రయోజనాలపై జిల్లా వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగుపై జిల్లా ఉద్యాన శాఖ అధికారి (డి హెచ్ ఎస్ ఓ) వివరించగా, పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ సంరక్షణపై జిల్లా అటవీ అధికారి (డి యఫ్ ఓ) వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై పీడీ హౌసింగ్ వివరాలు అందించారు. అదనంగా క్రీడలు మరియు యువజన కార్యకలాపాల ప్రోత్సాహంపై జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పి చైతన్య, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, చైర్మెన్ లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి, మార్చి12 **వాస్తవ తెలంగాణ:** పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిహా గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా పాలేరు గ్రామంలో మంత్రి వర్యులు పర్యటించి 5 కోట్లతో పాలేరు సరస్సు వద్ద చేపట్టనున్న పర్యాటక సౌకర్యాల అభివృద్ధి పనులకు, మల్లాయి గూడెం గ్రామంలో మల్లాయిగూడెం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు కోటి 35 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గట్టుసింగారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతుల కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పాలేరు లేక్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ప్రజలు, పర్యాటకులు ఆహ్లాదంగా గడిపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లేక్ దగ్గర చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్ పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలం నాటికి మల్లాయి గూడెం గ్రామంలో కోటి 35 లక్షలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామాలకు గత నెలన్నర రోజులలో నిధులు విడుదలయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని అన్నారు. మల్లాయిగూడెం గ్రామ పరిధిలో దాదాపు 13 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. గట్టుసింగారం గ్రామంలో పట్టాలు లేకుండా నిరుపేదలు ఎవరైనా ఉంటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పట్టాలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటీ ఇబ్బందులు రాకుండా బోరు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మల్లాయిగూడెం నుంచి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టిన బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, రాబోయే వానాకాలం కంటే ముందే ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే ఐదు సంవత్సరాలు బాగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం గట్టు సింగారం వద్ద ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవి కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**వాస్తవ తెలంగాణ:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12: కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన గద్దె లహరి తల్లిదండ్రులు లేనందున ఇంట్లో పరిస్థితి బాలినందున పెళ్లికూతురి అక్క గద్దె హారతి కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,మాజీ కౌన్సిలర్లు పిడుగు మమత, ఉన్నారు.

## మోడల్ కాలనీ గా వెలుగుమట్లను తీర్చిదిద్దుతాం : మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం, మార్చి12 **వాస్తవ తెలంగాణ:** తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చి దిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం ఆసరా చేసుకొని ధనార్జన కోసం దళారులను అడ్డుపెట్టి ఇతర జిల్లా, రాష్ట్రాల వారిని రెచ్చగొట్టి ఫేక్ డాక్యుమెంట్ లతో భూమి పేదలకు మోసపూరితంగా అప్పగించారని తెలిపారు. 1953 లో ఆసామి 31 ఎకరాల 7 గుంటల భూమి దానం చేశారని తెలిపారు .గత 8 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొన్నారని, త్రాగునీటి, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పన లేకుండా బాధలు పడ్డారని తెలిపారు. కరెంట్, మంచి నీరు ప్రతి అంశానికి డబ్బులు డిమాండ్ చేస్తూ మాఫియా నడిపించారని మంత్రి తెలిపారు. పేదలను దిన దిన గండం నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని అన్నారు. భూదాన్ భూములు ఆక్రమించుకోవాలని సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరిగాయని అన్నారు. మోడల్ కాలనీగా వెలుగు మట్లను తీర్చి దిద్దుతామని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నాటికి కాలనీ పూర్తి చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన తర్వాత మిగిలిన భూమిలో స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు సున్నా వడ్డితో రుణాలు అందిస్తామని తెలిపారు. పేదలకు ఇంటి నిర్మాణంలో హౌసింగ్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. వెలుగుమట్ల లేఔట్ లో కరెంటు పోల్స్, విద్యుత్ సరఫరా పనులు యుద్ధ ప్రాతిపదికన ఉగాది లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు. దళారులకు ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారు వివరాలు పోలీసు అధికారులకు అందించాలని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టే సమస్య లేదని కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

**నాటు సారాకు ఉపయోగించే అక్రమంగా నిల్వ ఉంచిన 8.75 క్వింటాల నల్ల బెల్లం పట్టివేత**



**వాస్తవ తెలంగాణ:**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్లపాడు తాండ గ్రామంలో అక్రమంగా నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం 8.75 క్వింటాళ్ల నల్ల బెల్లం గురువారం తెల్లవారుజామున ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి గ్రామానికి చెందిన సభావత్ నిరంజన్ అక్రమంగా నిల్వ ఉంచిన నల్ల బెల్లాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని నిరంజన్ పై కేసు నమోదు చేశారు. నాటు సారా తయారీ కేంద్రాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ ప్రార్ధన ప్రగతి ప్రాణాలిక పై ప్రజా ప్రతినిధులకు, కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం



**వాస్తవ తెలంగాణ:**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై గురువారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి అచ్చంపేట నియోజకవర్గంలోని సర్పంచులు పట్టణంలోని కౌన్సిలర్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఏ మ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ లో జరిగే అవగాహన కార్యక్రమానికి అచ్చంపేట పట్టణంలోని వైస్ చైర్ పర్సన్ పోరెడ్డి శైలజ రెడ్డి,4 వార్డు మెహరాజ్ బేగం, 5వ వార్డు ఆకుల లావణ్య, 8వ వార్డు చిట్టెమ్మ. 3వ వార్డు సొమ్లానాయక్ ,6వ వార్డు గడ్డం రమేష్ యాదవ్,17 వార్డు తగరం శ్రీనివాసులు, కో- ఆప్షన్ ఖాదర్ మరియు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు మట్టి నమూనా పరీక్ష చేయించుకోవాలి -మర్కుక్ మండల వ్యవసాయ అధికారి రాము



**వాస్తవ తెలంగాణ:** గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చ్ 12, మర్కుక్ మండల కేంద్రంలోని ఎర్రవల్లి,వరదరాజపూర్ గ్రామాలలో గురువారం నాడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో మట్టి నమూనాలను సేకరించారు.మండల వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో 99 రోజులు భాగంగా మట్టి నియమాలను సేకరించడం జరిగిందని,ప్రతి రెవెన్యూ గ్రామంలో 10 మంది రైతుల పొలాలలో మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించడం జరుగుతుందన్నారు.ప్రతి రైతు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు.ఎరువులు,పురుగుమందులు అధిక మోతాదులో వాడటం వలన భూమి నిసార్మవుతుందని,సేంద్రియ కర్బనం తగ్గిపోతుందని తెలిపారు.రైతులు భూమి ఆరోగ్యం కాపాడుకోవడం కొరకు సేంద్రియ వ్యవసాయం చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము,వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్,గ్రామ రైతులు రాజారెడ్డి,నరసింహారెడ్డి,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని మద్యం షాపులు

**ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా మద్యం దుకాణాల వ్యాపారం**



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో మద్యం షాప్ దుకాణ యజమానులు తన ఇష్ట రాజ్యంగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిసస్తూ మద్యం విక్రయాలు జరుపుతున్నారు. మా ఇష్టం వచ్చినప్పుడు షాప్ తెరుస్తాం ఇష్టం వచ్చినప్పుడు మూసేస్తాం మమ్మల్ని ఎవరు అడిగేది అనే విధంగా వ్యవహరిసస్తున్నారు. మద్యం దుకాణం యజమానులు బహిరంగంగానే సవాల్ విసిరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి షాపులు తెరవడం అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు కొనసాగించడం సాధారణ మారిపోయింది. ఈ విషయంపై మద్యంప్రియలో ఉదయాన్నే మద్యం సేవించి పిల్లకు వెళ్లడం అనంతరం పనులకు వెళ్లడం పై మహిళల గృహిణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భర్తలకు పనులు జరిగే సమయంలో మద్యం సేవించి పనులు చేస్తే ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనూ ఎక్కడ ఏ ప్రాంతంలో లేని విధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అచ్చంపేట పట్టణంలో మద్యం విక్రయాలు జరుపుతున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో మద్యం షాప్ యజమానులు తమ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ రెచ్చిపోతున్నారు. మద్యం విక్రయాల సమయపాలనపై ఎక్సైజ్ అధికారులు మద్యం విక్రయాలు దుకాణాలు తెరవడం, మూయడం, వంటి కార్యక్రమాలను నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు నిర్వహించే మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆదివాసి చెంచుల ఆవాసాల్లో విజయవంతంగా వైద్య శిబిరాలు

**వటర్లపల్లి పిహెచ్సి వైద్యులు డాక్టర్ అభిలాష్**



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): చెంచుల కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య మరియు ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విష్ణు చెప్పారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం చెంచుల ఆవాస కేంద్రమైన మేడి మొలకల మరియు సింగిడి గుండ్ల చెంచు పెంటల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఐటీడీఏ మరియు పిహెచ్సి సంయుక్తంగా నిర్వహించిన చెంచులు నివసించే అన్ని ఆవాసాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో అన్ని వయసుల వారు తప్పకుండా వచ్చి ఉంటారని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనీ వటువర్లపల్లి పీహెచ్సీ డాక్టర్ అభిలాష్ తెలిపారు. రెండు ఆవాసాల శిబిరంలో 88 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ షుగర్ మరియు బిపి పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది టీబి ఎక్సరే 34 మందికి తీయడం జరిగింది అందులో ఇద్దరికీ పాజిటివ్ వచ్చినాయి సందర్భంగా డాక్టర్ అభిలాష్ మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం ద్వారా వ్యాధులను సులభంగా తగ్గించవచ్చును .ముఖ్యంగా గర్భవతులు పౌష్టికాహారం పై ప్రత్యేక శ్రద్ధ చూపి , ప్రతిరోజు ఆకుకూరలు తమ ఆహారంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం ద్వారా సురక్షిత మాతృత్వం పొంది తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు. ఈ శిబిరంలో పీఎం జన్మ మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ ల్యాబ్ టెక్నీషియన్ ఆకాష్ అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, ఆరోగ్య కార్యకర్తలు ఐ టి డి ఎ మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్ సాగర్ సేవియా ఆరోగ్య కార్యకర్తలు రాజేష్ పద్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగస్వాములు కావాలి**

**డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 12): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నిర్వహించిన ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహచర ఎమ్మెల్యేలు లతో కలిసి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు



భాగస్వాములు కావాలని డీసీసీ అధ్యక్షుడు ఏమ్మెల్యే డా చిక్కుడు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంపై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.99 రోజుల కార్యక్రమం జూన్ 12 వరకు కొనసాగుతుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.




ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి, ఎమ్మెల్యే సూచించారు. వేసవి కాలంలో జిల్లాలో తాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు, అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగంపేట ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట గ్రామంలో బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖదిర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆత్మశుద్ధికి, క్రమ శిక్షణకు, దైవారాధనకు రంజాన్ పవిత్ర మాసం ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, మైనార్టీ మత పెద్దలు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వాస్తవ తెలంగాణ:**గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చ్ 12, సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని మర్కూక్ గ్రామానికి చెందిన మంగలి బాలమ్మ (90) గురువారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి సహకారంతో సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారు మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.వారితో పాటు నాయకులు మాధవరెడ్డి,బబ్బురి శ్రీనివాస్ గౌడ్,పాపోల రాజు,సుధాకర్ రెడ్డి, పుట్ట రవి,కనకయ్య, శ్రీకాంత్ గౌడ్, మంగలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి మంత్రి జూపల్లి కృష్ణారావు

**వాస్తవ తెలంగాణ:**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్కర్నూల్ జిల్లాలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఎక్సైజ్, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి గార్డెన్లో గురువారం వార్డు మెంబర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు, గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనుల వేగవంతంపై మంత్రి దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు మార్గదర్శనం చేయడం, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడం వంటి అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విబిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలి

**ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి**

**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 12): కేంద్ర ప్రభుత్వం విభిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని,కూలీలకు 600 రూపాయలు రోజు వేతనం ఇవ్వాలని,200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. మల్లేష్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని ఉపాధిహామీ కూలిలు పని చేస్తున్న ప్రదేశాన్ని కి వెళ్లి కూలీల ద్వారా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఐదు ఆరు వారాల నుండి పనిచేస్తే వేతనాలు రావడం లేదని, కూలి డబ్బులు రాక పండుగ ముందు ఏం చేయాలో అర్థం కావట్లేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వెంటనే డబ్బులు రిలీజ్ చేయాలని ఈ సందర్భంగా వ్యవసాయ కార్యకర్త సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కూలీలకు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు తీయడం వలన వారి యొక్క ఐరిస్ రాకపోవడంతో పనిచేయకుండానే ఇంటికి వెళ్ళిపోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని, వెంటనే ఆ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




# ఈషా లుక్స్ అదుర్స్

## లెహంగాలో తెలుగమ్మాయి

టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తెలుగమ్మాయి ఈషా రెబ్బా. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమాతో కెరీర్ మొదలుపెట్టిన ఈ భామ, అటు క్లాస్ సినిమాల్లోనూ, ఇటు గ్లామర్ పాత్రల్లోనూ మెప్పిస్తూ వస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో తన ఫాలోవర్లకు మాత్రం ట్రీట్ ఇవ్వడం అస్సలు మర్చిపోదు. తాజాగా ఈషా షేర్ చేసిన గ్రీన్ లెహంగా ఫొటోలు ఇప్పుడు నెట్టింట మంటలు రేపుతున్నాయి. సింపుల్ లుక్‌లో కనిపిస్తూనే తన అద్భుతమైన ఫిజిక్ ఎలివేట్ అయ్యేలా ఈషా ఇచ్చిన పోజులు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. సాధారణంగా ఈషా రెబ్బా ట్రెడిషనల్ వేర్ ధరించినా అందులో ఒక మోడ్రన్ టచ్ ఉండేలా జాగ్రత్త పడుతుంది. తాజా ఫొటోషూట్‌లో ఆమె ధరించిన గ్రీన్ లెహంగా ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. తన ఫిజిక్ పర్ఫెక్ట్‌గా ఎలివేట్ అయ్యేలా ఆమె ఇచ్చిన ఐకానిక్ పోజులు ఇప్పుడు యూత్ గుండెల్లో సెగలు రేపుతున్నాయి. ముఖ్యంగా ఆమె చిరునవ్వు, ఆ కళ్ళల్లోని మెరుపు ఫొటోలకు ప్రాణం పోశాయి. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు చూసిన వారంతా "సింపుల్ లుక్‌లోనే స్టన్నింగ్‌గా ఈషా" అంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు.

# రెడ్ డ్రెస్‌లో సోయగాల మీనూ

## అభిమానులకు కనువిందు




టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా మీనాక్షి చౌదరి పేరే వినిపిస్తోంది. అందం, అభినయం కలగలిపిన ఈ ముద్దుగుమ్మ వరుస హిట్లతో దూసుకుపోతోంది. కేవలం సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా అమ్మడు చేసే సందడి అంతా ఇంతా కాదు. తాజాగా రెడ్ కలర్ డ్రెస్సులో మీనాక్షి షేర్ చేసిన ఫొటోలు నెట్టింట సెగలు పుట్టిస్తున్నాయి. ఆ ఎర్రటి డ్రెస్సులో మెరిసిపోతున్న ఆమెను చూసి ఫ్యాన్స్ 'రెడ్ డ్రెస్ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మీనూ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా తన ఫాలోవర్ల కోసం క్రమం తప్పకుండా సోషల్ మీడియాలో అప్‌డేట్స్ ఇస్తూనే ఉంటుంది మీనాక్షి. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ లో ఆమె పోస్ట్ చేసిన రెడ్ డ్రెస్ ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ డ్రెస్సులో ఆమె కనిపిస్తున్న తీరు, ఆ కాన్ఫిడెన్స్ చూస్తుంటే నిజంగానే మతి పోగొట్టేలా ఉంది. ట్రెడిషనల్ లుక్‌లో అయినా, ఇలాంటి హాట్ మోడ్రన్ లుక్‌లో అయినా మీనాక్షి స్టైల్ చాలా క్లాసీగా ఉంటుంది. అందుకే ఆమె ఫాలోవర్స్ సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. బ్యూటీ విత్ బ్రెయిన్ అని మీనాక్షిని చూస్తే అర్థమవుతుంది. స్పోర్ట్స్ నుంచి గ్లామర్ వరల్డ్ వరకు దేనిలోనైనా సరే తాను నంబర్ వన్ అని నిరూపించుకుంటోంది. సంక్రాంతి హిట్‌తో ఇండస్ట్రీలో గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద ప్రాజెక్టులతో మన ముందుకు రాబోతోంది. మీనాక్షి ఇలాగే తన అందం, చందంతో మరిన్ని సక్సెస్ లు అందుకోవాలని కోరుకుందాం.



# రామ్ చరణ్ 'పెద్ది' తో ఫ్యాన్స్ కి స్పెషల్ సర్ప్రైజ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నుండి వస్తున్నా మాస్ మూవీ పెద్ది. తన కెరీర్‌లో ఎన్నడూ లేని విధంగా ఒక 'రగ్గడ్' మాస్ లుక్‌తో చరణ్ కనిపించనున్నాడు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ రూరల్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త టెక్నాలజీతో ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డాల్బీ సినిమా ప్రీమియం థియేట్రికల్ ఫార్మాట్‌లో విడుదల కానుండటంతో, వెండితెరపై రామ్ చరణ్ విధ్వంసాన్ని చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం..‾ డాల్బీ ఇమ్మర్సివ్ ఎక్స్‌పీరియెన్స్ – చరణ్ మాస్ అవతార్: రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భిన్నమైన పాత్రలో, పొడవైన జుట్టు మరియు గడ్డంతో ఒక పల్లెటూరి యువకుడిగా 'పెద్ది'లో కనిపించబోతున్నారు. ఈ రగ్గడ్ అవతార్‌కు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ తోడైతే థియేటర్లు దద్దరిల్లడం ఖాయం. అందుకే ఈ సినిమాను డాల్బీ సినిమా ఫార్మాట్‌లో విడుదల చేస్తున్నట్టు సోషల్ మీడియా వేదిక గా మూవీ యూనిట్ తెలిపింది. అద్భుతమైన విజువల్స్ మరియు వెన్నులో వణుకు పుట్టించే సౌండ్ క్వాలిటీతో ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందించాలని చిత్ర యూనిట్ నిర్ణయించింది. పాటల ప్రభంజనం – ఏప్రిల్ 30న గ్రాండ్ రిలీజ్: ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'చికిరి చికిరి' సాంగ్ యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తుండగా, తాజాగా వచ్చిన 'రై రై రారా' సాంగ్‌లో రామ్ చరణ్ వేసిన స్టెప్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వచ్చిన ఈ పాటలు సినిమాపై హైప్‌ను ఆకాశానికి తీసుకెళ్లాయి. నిజానికి ఈ సినిమా మార్చిలో విడుదల కావాల్సి ఉన్నా, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా ఇప్పుడు ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. సమ్మర్ బాక్సాఫీస్ వద్ద పెద్ది వేట: సమ్మర్ సెలవుల సీజన్‌ను టార్గెట్ చేస్తూ ఏప్రిల్ 30న సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్న 'పెద్ది'కి భారీ ఓపెనింగ్స్ వచ్చే అవకాశం ఉంది. దాదాపు రూ. 300 కోట్ల ప్రి-రిలీజ్ బిజినెస్‌తో ట్రేడ్ వర్గాల్లో కూడా ఈ సినిమా హాట్ టాపిక్‌గా మారింది. ఇక కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో హిందీ, తమిళ, కన్నడ భాషల్లో కూడా ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కానుంది. మెగా పవర్ స్టార్ మాస్ పవర్ మరియు బుచ్చిబాబు ఎమోషనల్ మేకింగ్ కలిస్తే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమనిపిస్తోంది. ఇక రామ్ చరణ్ 'పెద్ది' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు, డాల్బీ సినిమా ఎక్స్‌పీరియెన్స్‌తో ఒక విజువల్ వండర్‌గా నిలవబోతోంది. ఏప్రిల్ 30న థియేటర్లలో ఈ యాక్షన్ డ్రామా ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794